

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365


# నేటి దర్శిని


WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...





Contact Number
9059328777



రంగారెడ్డి సోమవారం 31-08-2026 సంపుటి: 02 సంచిక : 121 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ల హిమ పావని
Ranga Reddy Monday 31-08-2026 Volume :02 Issue: 121 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani


## కాంగ్రెస్ పాలనలో అప్పుల ఊబిలోకి
# తెలంగాణ

కమిషన్ల కోసమే పాలన.. కేంద్ర నిధులతోనే అభివృద్ధి




రూ.13 లక్షల కోట్ల అప్పుల్లోకి రాష్ట్రం

- కాంగ్రెస్ పాలనపై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- అభివృద్ధి పనుల్లో కమిషన్ల దందా: కిషన్‌రెడ్డి
- కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు
- వికారాబాద్ రైల్వే స్టేషన్‌కు రూ.27 కోట్లు
- ఏడాది చివరికల్లా ఆధునికీకరణ పనులు పూర్తి
- 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు
- కవచ్ సాంకేతికతతో రైలు ప్రమాదాలకు అడ్డుకట్ట
- రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి
- పది ఎకరాల్లో ఒక ఎకరం ప్రకృతి సాగు చేయాలి
- రసాయన ఎరువుల వాడకానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి
- వికారాబాద్, తాండూరులో పర్యటించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి/తాండూరు,

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ, దగా పాలన సాగిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు అభివృద్ధి పనుల్లో కమిషన్లకే మొగ్గు చూపుతున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత, ప్రస్తుత ప్రభుత్వాలు రూ.13 లక్షల కోట్లతో అప్పుల్లోకి నెట్టాయని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండూ దొంగేనని విమర్శించారు. అదే సమయంలో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని, పది ఎకరాల్లో కనీసం ఒక ఎకరం ప్రకృతి సాగుకు కేటాయించాలని పిలుపునిచ్చారు.


-మిగతా 2 లో



02

## దేశంలో ముస్లింలు ఉండొద్దనే వారు హిందువే కాదు

- జీవనశైలి వేరైనా.. అందర్నీ కలిపేది ఏకత్వమే
- విశ్వాసాన్ని నిలబెట్టే మూలసూత్రం ధర్మం
- సత్యాన్వేషణ ద్వారా మోక్షం మానవజన్మ లక్ష్యం
- కర్మభూమి పట్ల విధేయతను కలిగి ఉండాలి
- యూనివర్స్ వన్ నెస్ సెలబ్రేషన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సందేశం



02

## మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత గౌరవ

- ద్వైపాక్షిక బంధాల బలోపేతానికి గుర్తింపు
- ఇరు దేశాల స్నేహానికి పురస్కారం అంకితం
- తాష్కెంట్‌లో అధ్యక్షుడు షవ్‌కట్ చేతుల మీదుగా ప్రదానం
- వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణపై చర్చలు
- రక్షణ, ఇంధన రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం




## ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా ప్రజా ప్రభుత్వం

- రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా
- విద్య, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- చింతకాని, బోనకల్ మండలాల్లో రూ. 131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలంలోని కొడుమూరు ఎస్సీ కాలనీలో రూ. 66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి,

-మిగతా 2 లో



## మహిళలే 'సెల్' రాణులు!

- సెల్‌ఫోన్ వినియోగంలోనే కాదు.. నిర్లక్ష్యంలోనూ వారే టాప్
- సోషల్ మీడియా వాడకంలో 79 శాతం వాటా అతివలదే
- తెలంగాణలోనూ భారీగా ఇంటర్నెట్ వాడకం
- వన్ అసిస్ట్, హాన్సా రీసెర్చ్ సర్వేలో వెల్లడి

హైదరాబాద్,

మొబైల్ వినియోగంలోనే కాదు... వాటివల్ల ప్రమాదాల్లో పడుతున్నారు... ఫోన్‌ను అజాగ్రత్తగా పడేస్తున్న ఘటనల్లోనూ మహిళలే ముందువరుసలో ఉన్నారు. వన్ అసిస్ట్, హాన్సా రీసెర్చ్ సంయుక్తంగా జరిపిన ఒక అధ్యయనంలో మొబైల్ సేఫ్టీ, వినియోగానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడయ్యాయి. రాష్ట్రంలో, దేశంలో 82 శాతం మంది జీవనం ఒక్కసారైనా తమ స్మార్ట్‌ఫోన్‌ను చేజార్చి కింద పడేసినట్టు, 72 శాతం మంది ఫోన్ డ్యామేజ్‌ను ఎదుర్కొన్నట్లు వెల్లడైంది. సోషల్ మీడియా వినియోగం మహిళల్లో 79 శాతం ఉండగా, పురుషుల్లో 69 శాతంగా ఉంది. సెల్‌ఫోన్‌ను ప్రమాదవశాత్తు కింద పడేసిన వారిలో మహిళలు 94 శాతం, పురుషులు 80 శాతంగా ఉన్నారు. డ్యామేజ్

-మిగతా 2 లో

## కేబినెట్ ప్రక్షాళన
# ఘుమా

### సురేఖ సహా ముగ్గురిపై వేటు?


- ముగ్గురు కొత్తవారికి మంత్రి పదవులు
- విజయశాంతి పేరు పరిశీలనలో..
- మహేశ్‌గౌడ్‌కు కేబినెట్‌లో చోటు?
- పీసీసీ పగ్గాలు బీసీ మంత్రికి?
- స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు మంత్రి పదవి?
- కొత్త స్పీకర్‌గా ఎస్సీ నేతకు అవకాశం
- సెప్టెంబరు 3న ఢిల్లీలో కీలక భేటీ
- అధిష్ఠానంతో చర్చల తర్వాత తుది నిర్ణయం
- వినాయక చవితికి ముందే ప్రక్షాళన?

హైదరాబాద్ :

తెలంగాణ కేబినెట్ ప్రక్షాళనకు రంగం సిద్ధమైంది. కొండా సురేఖ వివాదం వేళ పూర్తి స్థాయిలో మంత్రివర్గంలో మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. ఇందుకు ముహూర్తం ఖరారైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్, స్పీకర్ సైతం మారుతారని పార్టీ నేతల సమాచారం. ఈ ఇద్దరినీ రేవంత్ మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నారు. అదే విధంగా సురేఖతో పాటుగా మరో ఇద్దరు మంత్రుల పై వేటు పడనుందని తెలుస్తోంది. కొత్తగా మంత్రులు అయ్యే వారి పైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయి. సెప్టెంబరు 3న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్కుమార్ గౌడ్ను ఢిల్లీకి రావాల్సిందిగా అధిష్టానం సూచించింది.

-మిగతా 2 లో





02

## హిమాలయాల్లో 'మంచు' ముప్పు

- భారత్‌లోనూ హైరిస్క్ సరస్సులు.. బద్దలైతే జలప్రళయమే!
- హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు
- భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు
- సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు.. గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు



02

## ముస్లిం దేశాలు ఏకతాటిపైకి రావాలి

- అసలైన శత్రువుకు వ్యతిరేకంగా ఏకమవుదాం
- ముస్లిం దేశాలకు ఖమేనీ పిలుపు
- విభేదాలు శత్రువులకు లాభమన్న ఖమేనీ
- ప్రవక్త జయంతి సందర్భంగా ఐక్యతా సందేశం
- ఇస్లాం శక్తి సంఘీభావంలోనే ఉందని వ్యాఖ్య
- గల్ఫ్ దేశాల ఐక్యతపై ఖమేనీ దృష్టి
- అసలైన శత్రువుపై పోరుకు పిలుపు


## నేపాల్ వరదల్లో 760 దాటిన మృతుల సంఖ్య

- 2,500 మందికిపైగా గల్లంతు.. కొనసాగుతున్న గాలింపు చర్యలు
- గుర్తు తెలియని మృతదేహాలు అక్కడే ఖననం
- డీఎన్ఏ నమూనాలు సేకరించి 1.5 మీటర్ల లోతులో ఖననం
- భవిష్యత్ గుర్తింపుకోసం సమాధుల వద్ద సైన్‌బోర్డులు
- మృతదేహాల భద్రపరిచేందుకు ఇళ్లనే కూలింగ్ సెంటర్లుగా మార్పు
- పెరుగుతున్న నదుల నీటిమట్టంతో సహాయక చర్యలకు ఆటంకం
- భారీ ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతదేహాల కోసం కొనసాగుతున్న అన్వేషణ

02

నేపాల్‌ను ముంచెత్తిన వరదలు అపూర్వ విషాదాన్ని మిగిల్చాయి. మృతుల సంఖ్య 760 దాటగా, 2,500 మందికిపైగా ఇంకా గల్లంతయ్యారు. గుర్తు తెలియని మృతదేహాలను భద్రపరచేందుకు సరైన సదుపాయాలు లేకపోవడంతో ప్రత్యేక విధానంలో డీఎన్ఏ నమూనాలు సేకరించి అక్కడికక్కడే ఖననం చేస్తున్నారు. భవిష్యత్తులో గుర్తింపు కోసం సమాధుల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెరుగుతున్న నదుల నీటిమట్టం, కొనసాగుతున్న వర్షాలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంగా మారుతున్నాయి.






02

## సెప్టెంబరు 5న ఢిల్లీకి సీజేపీ మార్చ్

- మూడు డిమాండ్లు ఇంకా పెండింగ్‌లోనే
- విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకోవాలని డిమాండ్





# తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

● పాల్గొన్న టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు 30(నేటి దర్శిని):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం రామ్నుంతల గ్రామ పంచాయితీ పరిధిలోని చిన్న తండాలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన ఈ దేవాలయ అభివృద్ధికి రెండు లక్షల రూపాయల సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు మన ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా ఉండటంతో పాటు,మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే పవిత్ర కేంద్రాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, శ్రీ తుల్జా భవాని మాత ఆశీస్సులతో రామ్నుంతల చిన్నతాండ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్ మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి మరియు పెయింటింగ్ పనులకు సహకారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రానుంతల గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ, గ్రామాలు, తండాల అభివృద్ధికి నిరంతరం తన వంతు సహకారం అందిస్తున్నారని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, భావండ్ల రమేష్,మాజీ ఎంపీటీసీ వల్లి పంతు, సోమ్లా నాయక్, పి.పరమేష్, జగన్, వార్డు సభ్యులు వినోద్,భాస్కర్, సీనియర్ నాయకులు జింత నాయక్, రమేష్ నాయక్, హుమ్లు నాయక్, లాలు నాయక్, గ్రామ పెద్దలు, భక్తులు, తాండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు రైతు వేదికలో 100% సబ్సిడీపై వేరుశెనగ విత్తనాల పంపిణీ




**ఆమనగల్లు, ఆగస్టు 30(నేటి దర్శిని);** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో 31/08/2026 సోమవారం వేరుశనగ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ ఆహార నూనెల మిషన్ నూనె గింజలు వేరుశెనగ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవం సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని, కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్ మండలాల రైతులకు 100% సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను అందిస్తారని ఆయన తెలియజేశారు. మూడు మండలాల రైతులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## కేంద్ర పథకాలపై ఎందుకు మౌనం..?

# బీజేపీ నేతల ప్రశ్న

**మిడ్జిల్, ఆగస్టు 30, (నేటి దర్శిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఫుట్‌పాత్‌పై ఉన్న డబ్బాలు, చిరు వ్యాపారులను తొలగించే విషయంలో కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ మార్గదర్శకాల ప్రకారమే చర్యలు తీసుకున్నామని మున్సిపల్ చైర్మన్ పేర్కొనడంపై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ బోడ నరసింహ తీవ్రంగా స్పందించారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాల గురించి చెప్పని స్థానిక మున్సిపల్ చైర్మన్ కనీసం నేషనల్ హైవే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని చెప్పడం స్వాగతిస్తూ,,,, ఇప్పటినుండి అయినా కనీసం కేంద్రం నుంచి వచ్చే నిధులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మున్సిపల్ చైర్మన్ పాలకవర్గానికి ఉందని అన్నారు.“కేవలం రోడ్డు విస్తరణ, ఫుట్‌పాత్‌ల తొలగింపు విషయంలోనే కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ గుర్తొస్తున్నాయా? కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో మాత్రం కేంద్రం పేరు ఎందుకు చెప్పడం లేదు?” అని ప్రశ్నించారు.హరితహారం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ సహాయం, చిరు వ్యాపారులకు అందుతున్న ఆర్థిక సహాయం వంటి అనేక కార్యక్రమాల్లో కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వాటిని ప్రజలకు వివరించకుండా, కేవలం రోడ్డు విస్తరణ అంశంలో మాత్రమే కేంద్రాన్ని ప్రస్తావించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే అని వారు అన్నారు.

“కేంద్రం ఇచ్చే నిధులు, పథకాల గురించి ప్రజలకు చెప్పాలి. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో వేసుకోవడం మానుకోవాలి. ప్రజలకు వాస్తవాలను పారదర్శకంగా వెల్లడించాలి” అని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్ లు రామకృష్ణ, శ్రీరాములు,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండోజు గంగాధర్, పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, నాయకులు రవి గౌడ్, శివ, శ్రీకర్, లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



**మిడ్జిల్ , ఆగస్టు 30, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :** మహబూబ్‌నగర్ పట్టణంలోని వైట్‌హౌస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బీజేపీ నాయకులు బుక్క నవీన్ మరదలి వివాహ వేడుకకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో జడ్చర్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 1.5 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన:

●ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**ఉమ్మడి వరంగల్, ఆగస్ట్ 30 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లావర్ధన్నపేట నియోజకవర్గం 45వ డివిజన్ లోని కుమ్మరిగూడెం, తరాలపల్లి గ్రామాలల్లో కోటి నలభై లక్షల రూపాయల విలువైన రోడ్లు , డ్రైనేజీ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీల వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు దశల వారీగా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 45 డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి, 44 వ డివిజన్ అధ్యక్షులు జక్కుల సదానందం,జిల్లా కార్యదర్శి పుల్యాల యాదవ రెడ్డీ,మాజి పాక్స్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, మాజి డివిజన్ అధ్యక్షులు సట్ల సాధనందం గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద రమేష్,జిల్లా బీసీ సెల్ నాయకులు గంగపురం వేణు గౌడ్,మహిళా డివిజన్ అధ్యక్షులు నర్మెట కృష్ణవేణి,జ్యోతి అమర్నాథ్,గ్రామ శాఖ అధ్యక్షులు బషీర్,వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు బస్కె ప్రణయ్,మండల యూత్ అధ్యక్షులు కృష్ణ,దాసరి కార్తీక్,అజయ్,గంగపురం ఉదయ్,రవి,రాజు యాదవ్,సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్,వేణు యాదవ్,స్వామి, బైరి విశ్వనాధం,దుబ్బాక మోహన్, రాజశేఖర్,ఆరూరి పరమేష్, ఆరూరి సురేష్, ఐలపాక రాజేష్, సదారపు బాలకృష్ణ,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ కాలనీ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం : ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ఉమ్మడి వరంగల్ ,ఆగస్టు 30 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోనికనకదుర్గ కాలనీలోని జి డబ్ల్యూ ఎం సి పార్కు, కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. పార్కులోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, లైటింగ్, పచ్చదనం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పార్కుకు వచ్చిన వాకర్స్, స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిమాట్లాడుతూ కనకదుర్గ కాలనీ పార్కును ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సి డబ్ల్యూ ఎం సి అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా పిల్లలు ఆడుకునేందుకు పార్కులో ప్రత్యేక ఆటస్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. చిన్నారుల వయసుకు అనుగుణంగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేసి, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. కుటుంబాలతో కలిసి పార్కుకు వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందించాలని పేర్కొన్నారు.అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయమైన చిత్రాలు వేయించాలని సూచించారు. పార్కు అందాన్ని పెంచడంతో పాటు నగర చరిత్రను ప్రజలకు పరిచయం చేసేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.వృద్ధులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా మెడిటేషన్ కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మెరుగుపరచాలని తెలిపారు. సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా లైటింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, పార్కు భద్రత కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుపైనా దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే తమవంతు సహకారం అందిస్తామని ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కనకదుర్గ కాలనీ ప్రజలకు మరింత మెరుగైన పచ్చదనం, ఆరోగ్యం, వినోద సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పార్కును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత, జి డబ్ల్యూ ఎం సి అడిషనల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీన్ రివర్స్..రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్..!

**న్యూఢిల్లీ, ఆగస్టు 30(నేటి దర్శిని)**
అంతర్జాతీయ ఇంధన మార్కెట్ లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సీన్ రివర్స్ అయ్యింది. సాధారణంగా ముడి చమురు కోసం రష్యా పై ఆధారపడే భారత్.. ఇప్పుడు అదే రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేసే కీలక దేశంగా అవతరించింది. ఉక్రెయిన్ (ఖనెత్తీుఱఅవ) డ్రోన్ దాడుల తో రష్యాలోని చమురుశుద్ధి కర్మాగారాలు తీవ్రంగా దెబ్బతినడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు.చమురుశుద్ధి కర్మాగారాలు దెబ్బతినడంతో ఏర్పడిన తీవ్ర ఇంధన కొరతను అధిగమించేందుకు భారత్ నుంచి రష్యా పెట్రోల్‌ను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఎనర్జీ అనలిటిక్స్ సంస్థ వోర్టెక్సా నివేదిక ప్రకారం.. గత రెండు నెలల్లో (జూలై-ఆగస్టు) రష్యా రిఫైనరీలపై సుమారు 32 సార్లు డ్రోన్ దాడులు జరిగాయి. దీనివల్ల దేశీయంగా పెట్రోల్ ఉత్పత్తి ఏకంగా 70 % పడిపోయింది. ఫలితంగా రష్యాలోని పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రష్యా ప్రభుత్వం తన దేశం నుంచి పెట్రోల్, డీజిల్ ఎగుమతులను నిషేధించింది. ఈ నేపథ్యంలో భారత్





గత రెండు నెలల్లో దాదాపు 10 లక్షల బ్యారెళ్ల పెట్రోల్‌ను రష్యాకు సరఫరా చేసింది. భారత్‌తోపాటు తుర్కియే, మొరాకో కూడా రష్యాకు ఇంధనాన్ని అందిస్తున్నాయి. గుజరాత్‌లోని వడినార్‌లో ఉన్న నయారా ఎనర్జీ రిఫైనరీ నుంచే ఈ ఎగుమతుల్లో ఎక్కువ భాగం జరిగినట్లు వాణిజ్య వర్గాలు తెలిపాయి. ఈ రిఫైనరీలో రష్యా ప్రభుత్వ రంగ సంస్థ రాస్‌నెఫ్ట్‌కు వాటా ఉండటం గమనార్హం. మరోవైపు ప్రపంచంలో మూడో అతిపెద్ద రిఫైనరీగా ఉన్న భారత్ తన సామర్థ్యాన్ని 272 ఎంఎంటీపీఏ నుంచి 300 ఎంఎంటీపీఏకు పెంచుకోవడం ద్వారా గ్లోబల్ రిఫైనింగ్ హబ్‌గా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటోందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేర్కొన్నారు.జుఇవఏఔఅజవ దీత్తీుఅఎష్ట్ర అదే సమయంలో ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాల నేపథ్యంలో భారత్ తన ముడి చమురు దిగుమతులను కూడా విస్తృతం చేసుకుంది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకున్న భారత్.. ఇప్పుడు 41 దేశాల నుంచి కొనుగోలు చేస్తోంది. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా నిలిచిపోవడంతో రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. అయితే కెప్లర్ డేటా ప్రకారం ఆగస్టులో దిగుమతులు కాస్త తగ్గి 2.1 మిలియన్ బ్యారెళ్లకు చేరాయి. అయినప్పటికీ దేశ మొత్తం దిగుమతుల్లో 40 % వాటాతో భారత్‌కు అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా రష్యానే కొనసాగుతోంది.

# సీజేపీకి రాజకీయ లక్ష్యాలు ఉండొచ్చు..

**రాజకీయాలకు అతీతంగా ఉంటేనే మేలు**
**సోనమ్ వాంగ్‌చుక్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 30(నేటి దర్శిని)**
కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి బహుశా రాజకీయ లక్ష్యాలు ఉండి ఉండవచ్చని ఉద్యమకారుడు, పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా సీజేపీతోపాటు, గత నెలలో తాను చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సహా అనేక అంశాలపై మాట్లాడారు. అయితే, సీజేపీ రాజకీయాలకు అతీతంగా ఉంటేనే బాగుంటుందని సలహా ఇచ్చారు. "సీజేపీకి, దాని ఫౌండర్ అభిజీత్ దీప్కేకు రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు అనిపిస్తోంది. అయితే, ఈ విషయాన్ని వారేమీ నాకు చెప్పలేదు. ఇది నా అంచనా మాత్రమే.రాజకీయ లక్ష్యాలు ఉండటంలో



తప్పులేదు. సీజేపీ రాజకీయంగా మారితే యువతకు అనేక అవకాశాలు వస్తాయనేది నిజం. కానీ, ఇలాంటి ఉద్యమాన్ని రాజకీయాలకు అతీతంగా, తటస్థంగా ఉంచితేనే మంచిది. ప్రజలు సీజేపీని నిష్పక్షపాతంగా నడిచే యువత, విద్యార్థుల ఉద్యమ శక్తిగా చూస్తున్నారు. తటస్థంగా ఉంటూ, ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే సంస్థ అని భావిస్తున్నారు. ఇలా ఉంచితేనే అనేక లక్ష్యాలు సాధించవచ్చు. రాజకీయ శక్తిగాకంటే ఉద్యమ శక్తిగా ఉంచడమే మంచిది. అయితే, సమాజం నుంచి ఏమీ ఆశించకపోవడానికి సీజేపీ నేతలేమీ సన్యాసులు కాదు. నేను విశ్లేషించినంత వరకు వాళ్లు రాజకీయ శక్తిగా మారుతారు" అని వ్యాఖ్యానించారు. అభిజీత్ దీప్కే గతంలో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉన్న విషయంపై తనకు అవగాహన లేదన్నారు. ఇక, తాను ఆమరణ దీక్ష చేస్తున్న సమయంలో దీక్ష విరమింపజేసే అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సంప్రదించామని, కానీ, ఈ విషయంలో ఆయన నుంచి సరైన స్పందన రాలేదన్నారు. ఈ విషయం పార్లమెంట్‌కు చేరాలని తాము భావించామన్నారు. రాహుల్ గాంధీ తమ దీక్షాస్థలికి వచ్చుంటే, అప్పుడు విషయానికి చాలా ప్రాధాన్యం దక్కేదని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. కానీ, దీక్ష చేస్తున్నప్పుడు, ముగిసిన తర్వాత ఆయన తనను సంప్రదించలేదని వెల్లడించారు.

# కాబోయే ప్రధాని విజయ్ అంటూ జోరుగా ప్రచారం..

**-అధికార కూటిమిలో కలకలం..!**

**న్యూఢిల్లీ, ఆగస్టు 30(నేటి దర్శిని)**
తమిళనాడు లో అధికారంలో ఉన్న 'తమిళగ వెట్రి కళగం ', దాని మిత్రపక్షం కాంగ్రెస్ మధ్య రాజకీయ విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ని దేశానికి కాబోయే ప్రధానిగా కీర్తిస్తూ కొందరు టీవీకే నేతలు , మద్దతుదారులు చేస్తున్న ప్రచారం కూటమిలో తీవ్ర కలకలం రేపుతున్నది. ఈ పరిణామంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విజయ్‌ని ప్రధానిగా ప్రొజెక్ట్ చేస్తూ సాగుతున్న ఈ ప్రచారం వెనుక పార్టీ నాయకత్వాన్ని ఆకట్టుకోవాలనుకునే కొందరు టీవీకే నేతల ప్రయత్నం ఉన్నప్పటికీ.. ఇది కూటమి జాతీయ రాజకీయ వైఖరిపై గందరగోళం సృష్టిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తొలుత అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు విజయ్‌పై ప్రశంసలకే పరిమితమయ్యారు. కానీ ఇప్పుడు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, ఉత్తర భారతదేశంలో ప్రచార వీడియోల రూపంలోకి విస్తరించింది. ఇది బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా




మారింది. ఇటీవల ఓ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన సర్వే ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రధాని అభ్యర్థిగా ఎవరికి మద్దతిస్తారని అడిగిన ప్రశ్నకు.. రాహుల్ గాంధీ తర్వాత 9 శాతం మద్దతుతో విజయ్ మూడో స్థానంలో నిలిచారు. టీవీకే-కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే విజయ్‌ని ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడంపై కాంగ్రెస్ నేతలు అసహనంగా ఉన్నారు. మంత్రులు అభిమానుల్లా వ్యవహరిస్తున్నారని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ ఇటీవల చేసిన విమర్శలు ఈ అసంతృప్తిని స్పష్టం చేస్తున్నాయి. గతంలో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా సమర్థించిన డీఎంకేతో పొత్తును వదులుకుని కాంగ్రెస్ పార్టీ టీవీకేతో చేతులు కలుపడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారాయి. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి మాట్లాడుతూ.. విజయ్ ప్రచారం ఒక ఎన్నికల వ్యూహమేనని, అయితే నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంలో రాహుల్ గాంధీకి ఎవరూ సాటిరారని స్పష్టంచేశారు. ఈ వివాదంపై శనివారం మధురైలో రాష్ట్ర మంత్రి నిర్మల్ కుమార్ స్పందిస్తూ.. విజయ్ పట్ల దేశవ్యాప్తంగా ప్రజలకు ఆకాంక్షలు ఉన్నాయని, రాజకీయ పరిస్థితులను బట్టి సీఎం విజయ్ సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.ప్రభుత్వ విధానాలు అర్థంచేసుకోవడం వాస్తవానికి జాతీయ స్థాయిలో రాహుల్‌గాంధీని ముందుంచి, దక్షిణాదిలో విజయ్ ప్రజాదరణను ఉపయోగించుకోవాలన్నది కాంగ్రెస్ పార్టీ వ్యూహం. కానీ తాజా పరిణామాలతో ఆ వ్యూహం దెబ్బతిని, కూటమి భవిష్యత్తు, నాయకత్వ ప్రాధాన్యతలపై నీలినీడలు కమ్మాయి.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలి..

**యువతకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 30(నేటి దర్శిని)**
క్షణికమైన ఆనందాన్నిచ్చే మత్తు పదార్థాలు ఉజ్వల భవిత ను దెబ్బతీసి వ్యక్తిగత జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతినబూనాలని యువతకు పిలుపునిచ్చారు. ఎలాంటి మత్తు పదార్థాలకైనా బానిసలు కాకుండా దూరంగా ఉండేలా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో అవగాహన కల్పించాలని కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్‌లకు సూచించారు.ఇవాళ మన్ కీ బాత్ 137వ కార్యక్రమంలో మాట్లాడుతూ..



ఈ మేరకు యువతకు దిశానిర్దేశం చేశారు. 'మాదకద్రవ్య రహిత భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం యావత్తూ కలిసి రావాలని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తులైన వారిని సమాజం అక్కున చేర్చుకుని గౌరవించాలన్నారు. సమాజ మద్దతు, యోగ, ధ్యానం, దృఢచిత్తం, ఆత్మవిశ్వాసం ద్వారా మత్తు పదార్థాలకు దూరం కావచ్చన్నారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో యువత పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని పేర్కొన్నారు. వీధి వ్యాపారుల కోసం తీసుకువచ్చిన 'పీఎం స్వనిధి యోజన' లక్షలాది మంది మహిళలకు ఉపయోగపడుతోందని మోదీ పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు 46 శాతం మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకుంటూ.. ఆదాయాన్ని పెంచుకుంటున్న అంశాన్ని గుర్తుచేశారు.

## సంపాదకీయం

# పెన్షన్.. టెన్షన్




'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్' పేరు వింటేనే 2.60లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల వెన్నులో వణుకు పుడుతుంది. ఈ స్కీమ్‌తో తమ బ్రతుకులకు భరోసాలేదని వారు ఆందోళన చెందుతున్నారు. 2001-02 బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులకు ఉద్యోగ విరమణానంతరం ఇచ్చే పెన్షన్ లో మార్పు చేయడానికి బి.కె. భట్టాచార్య నేతృత్వంలో ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీ ప్రతిపాదనలను 2003 ఆగస్టు 23వ తేదీన నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదించింది. తదనంతరం అధికారంలోకి వచ్చిన యూపిఏ ప్రభుత్వం 2004 జనవరి 1వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వ సర్వీసులో చేరిన ఉద్యోగులకు నూతనంగా నేషనల్ పెన్షన్ (ఎన్పీఎస్) విధానం అమల్లోకి తెచ్చింది. 2004 సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కొలువులో చేరిన సుమారు 2.60లక్షల మంది ఉద్యోగులు సిపిఎస్ పింఛన్ పథకం పరిధిలోకి వచ్చారు. ఇది తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్య కాదు. దేశవ్యాప్తంగా సుమారు 97లక్షల మంది ఉద్యోగులు సిపిఎస్ పింఛన్ స్కీమ్ పరిధిలో ఉన్నారు. అయితే అనాధిగా అమల్లో ఉన్న ఓల్డ్ పెన్షన్ విధానంలోకి వచ్చే ఉద్యోగులకు ఎంప్లాయిస్ కాంట్రిబ్యూషన్ లేకుండానే ఉద్యోగి రిటైర్‌మెంట్ తర్వాత చివరి బేసిక్ మూల వేతనం నుంచి 50 శాతం సర్వీసు పెన్షన్ రూపంలో అందుతుంది. అలాగే తనకు వచ్చిన పెన్షన్ నుంచి 40 శాతం సొమ్మును ఏకకాలంలో తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. దీంతో ఉద్యోగికి, అతని కుటుంబానికి రిటైర్‌మెంట్ తర్వాత కూడా ఓ భరోసా దొరికేది. కానీ, సిపిఎస్ పెన్షన్ స్కీం పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు పెన్షన్ ఓ టెన్షన్ అయి కూర్చుంది. ఎందుకంటే సిపిఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల పెన్షన్ షేర్ మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడి ఉంటుంది. దీంతో పదవి విరమణ పొందిన సిపిఎస్ ఉద్యోగి రిటైర్‌మెంట్ జీవితం ప్రశ్నార్థకమైంది. రాజ్యాంగంలోని 309వ అధికరణ ద్వారా అందించబడిన అధికారాలను ఉపయోగించి చత్తీస్ ఘడ్, రాజస్థాన్, జార్కండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఓల్డ్ పింఛన్ విధానం (ఓపిఎస్)ను అక్కడి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం "వన్ నేషన్, వన్ ట్యాక్స్" నినాదం ప్రతిధ్వనిస్తున్న మన దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన పెన్షన్ చట్టాలు అమలు జరుగుతుండటం విచారకరం. కేంద్ర ప్రభుత్వం మెమో - 41 ప్రకారం ప్రభుత్వం 2019 నుంచి ప్రభుత్వ వాటాను 10 శాతం నుంచి 14 శాతానికి పెంచింది. అలాగే మెమో - 57 ప్రకారం 2004 కు ముందు నోటిఫికేషన్‌ల ద్వారా తదనంతరం ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. గెజిట్ నెంబర్ -178 ప్రకారం 2021 నుంచి చనిపోయిన కేంద్ర ప్రభుత్వ ఎన్‌పిఎస్ ఉద్యోగుల నామినీకి ప్రాన్ అకౌంట్లో ఉన్న ఉద్యోగి కాంట్రిబ్యూషన్ కు చెందిన సొమ్మును ఉద్యోగి కుటుంబానికి ఇస్తూ వారి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ ను మంజూరు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ సంస్కరణల్లో ఏ ఒక్క సంస్కరణను కూడా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదు. అలాగే సిపిఎస్ తో ఆర్థిక భద్రత కోల్పోవడంతో పాటు రిటైర్‌మెంట్ తర్వాత హెల్త్‌కార్డు సదుపాయం లేని ఆరోగ్య భద్రత ను కూడా కోల్పోవాల్సి వచ్చింది. ఓపిఎస్ విధానంలో ఒక ఉద్యోగి సర్వీస్ కాలాన్ని బట్టి దాదాపుగా చివరి నెల బేసిక్ సాలరీలో 50 శాతం ప్రతినెల పెన్షన్ తో పాటు డిఏ పెరుగుదల మాదిరిగానే డిఆర్ కూడా వర్తిస్తుంది. అయితే సిపిఎస్ విధానంలో ఉద్యోగి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ (ఫ్రాన్) లోని మొత్తంలో 40 శాతం నిధిని ప్రభుత్వం అన్యుటీలలో పెట్టిబడి పెట్టి దానిపై వచ్చే రాబడి రూ.లక్షకు సుమారు రూ.500ల నుంచి రూ.800 మాత్రమే వచ్చే అవకాశం ఉంది. వాస్తవానికి పీఎఫ్ఆర్డీఏ-2004 (పింఛన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలఫ్‌మెంట్ అథారిటీ) చట్ట ప్రకారం సిపిఎస్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మూల వేతనం నుంచి 10శాతం, డిఏలో 10శాతం ప్రతినెల ఉద్యోగి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్లో జమ చేయాలి. అంతేస్థాయిలో ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో ఉద్యోగి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ (ఫ్రాన్) లో జమ చేయాలి. ఇలా జమ అయిన పెన్షన్ సొమ్మును సిఆర్ఏ (సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ) బాధ్యతగా నిర్వహించి ఈ నిధిని నేషనల్ పెన్షన్ సిస్టం ట్రస్టు (ఎన్పీఎస్), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిట్స్ లిమిటెడ్ (ఎన్ఎస్డీఎల్) ద్వారా షేర్ మార్కెట్ లో పెట్టి తదుపరి పదవీ విరమణ సమయంలో సర్వీస్ మొత్తంలో ఉద్యోగి, ప్రభుత్వ వాటా మొత్తం నిధిలో నిర్ణీత సొమ్మును నెలవారీగా రిటైర్డ్ ఉద్యోగికి పింఛన్ రూపంలో చెల్లించాలి. కానీ, తెలంగాణలో ఈ ప్రక్రియ కూడా సక్రమంగా జరగడం లేదు.ఉద్యోగికి చెల్లించే ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను నిర్ణిత గదువులోపు చెల్లించని కారణంగా పెన్షన్ సెటిల్‌మెంట్ జరగని కారణంగా రాష్ట్రం లో సుమారు 600 మంది రిటైర్డ్ సిపిఎస్ ఉద్యోగులకు ఆ కొద్దిపాటి నెలవారి పెన్షన్ కూడా రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం తాజాగా సిపిఎస్, ఎన్‌పిఎస్ పథకాలకు ప్రత్యామ్నయంగా యూపిఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ పెన్షన్ పథకం) ను అమల్లోకి తీసుకువచ్చింది. 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ కొత్త పెన్షన్ పథకం వర్తిస్తుంది. దీని ప్రకారం ఉద్యోగి తన పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న బేసిక్ పే సగటులో 50 శాతం కచ్చితంగా పింఛన్ రూపంలో అందుతుందని కేంద్రం పేర్కొంటుంది. కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు మూల వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కానీ, పెన్షన్‌కు కనీస అర్హత సుమారు 10 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకోవాలి. ఉద్యోగి 10శాతం వాటాతో పాటు ప్రభుత్వం క్రమం తప్పకుండా మ్యాచింగ్ గ్రాంట్ చెల్లించాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పథకంను అడాప్ట్ చేసుకునే అవకాశం ఉంది. కానీ, అదనపు భారంను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సి ఉంటుంది.


## ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్






**పటాన్‌చెరు ఆగస్టు 30 (నేటి దర్శిని):**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం శ్రీ కన్వెన్షన్‌లో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ ఓనమ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పృథ్వీరాజ్ పాల్గొని, నిర్వాహకులు, అసోసియేషన్ సభ్యులు, కేరళ సోదర సోదరీమణులకు ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఓనమ్ పండుగ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. మహాబలి చక్రవర్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా కేరళ సోదర సోదరీమణులకు హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు.
ఓనమ్ పండుగ స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం, సంపద నిండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అభిమాని వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నోముల భగత్ కుమార్



**నిడమనూరు, ఆగస్టు 30 (నేటి దర్శిని):**
నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన మునగ శ్రీరాములు, పద్మ దంపతుల కుమారుడు, నోముల భగత్ కుమార్ అభిమాని ఆనంద్ యాదవ్ వివాహ వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. తుమ్మడంకోట మైసమ్మ దేవాలయం సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న నోముల భగత్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ ప్రముఖులు, అభిమానులు నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్వాయి వెంకటేశం, క్రాంతి, ముప్పారం శివాలయం మాజీ చైర్మన్ దరీబ్ లింగప్ప, అన్నెబోయిన కొండల్, మేరెడ్డి శ్రీను, చిత్ర శేఖర్, మునగ సైదులు, మునగ యాదయ్య, మచ్చ సైదులు, చల్ల రామయ్య, మేకల అనిల్, కంచి సాయి, రూపని రాములు, మేకల వెంకటేశం, ముదిగొండ్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు,ఆగస్టు 30(నేటి దర్శిని);**
ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గౌడ కుల బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా కాటమయ్య బోనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ చుక్క అల్లాజీ గౌడ్, యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, అవ్వారి శివలింగం, మేడిగడ్డ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్, ఎంగలి ప్రసాద్, ఓగ్గు మహేష్, గౌడ సంఘం నాయకులు చుక్క నిరంజన్ గౌడ్, సైదులు గౌడ్,గజ్జె నిరంజన్ గౌడ్,బాలు గౌడ్, మల్లేష్ గౌడ్,రవి గౌడ్, బాలకృష్ణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు పటిష్ఠ పోలీసు బందోబస్తు

- పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్
- ఎస్పీతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మిడ్జిల్, ఆగస్టు 30, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
నీట్ పీజీ ప్రవేశ పరీక్షను జిల్లాలో ప్రశాంతమైన, సురక్షిత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన పోలీసు బందోబస్తు మరియు భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఎస్పీ గారితో కలిసి పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఫాతిమా విద్యాలయం మరియు జ్యోతీజజు ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలు, ప్రవేశ ద్వారాల వద్ద పోలీసు సిబ్బంది విధులు, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పోలీసుల పర్యవేక్షణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.
పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. పరీక్షా కేంద్రాల భద్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహించే ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, అప్రమత్తత, సమయపాలనతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మరియు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ సందర్శనలో AR అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







# వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన...

- ఆలయ నిర్మాణానికి రూ.12 లక్షల భారీ విరాళం..
- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**జిన్నారం ఆగస్టు 30 (నేటి దర్శిని)**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. మాల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, మాల సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే తనవంతుగా రూ. 12 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించడంతో పాటు దేవాలయాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నామని తెలిపారు. నూతన దేవాలయాల నిర్మాణానికి తనవంతుగా సొంత నిధులు కేటాయిస్తూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే అన్నారు. జిన్నారం ప్రజల భక్తి విశ్వాసాలకు అనుగుణంగా పోచమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో జిన్నారం ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మాల సంఘం నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మైఖేల్ జాక్సన్ 68వ జయంతి వేడుకలు ఘనంగా...

- రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు

**సిద్దిపేట జిల్లా ఆగస్టు 30 (నేటి దర్శిని)**
ప్రపంచ పాప్ సంగీతానికి చెరగని ముద్ర వేసిన పాప్ రారాజు మైఖేల్ జోసెఫ్ జాక్సన్ 68వ జయంతి వేడుకలను హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కోహెడ మండలంలో సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైఖేల్ జాక్సన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సాయికృష్ణ హాస్పటల్‌లోని రోగులను పరామర్శించి, వారికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా మైఖేల్ జాక్సన్ జ్ఞాపకాలను స్మరించుకోవడం ఆనందంగా ఉందని పిడిశెట్టి రాజు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైఖేల్ జాక్సన్ అమెరికాకు చెందిన ప్రముఖ సంగీత కళాకారుడిగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారని అన్నారు. చిన్న వయసులోనే తన సోదరులతో కలిసి సంగీత ప్రస్థానం ప్రారంభించిన జాక్సన్, నాలుగు దశాబ్దాలకు పైగా సంగీత ప్రపంచంలో తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడైన ఆల్బమ్‌లలో ఒకటైన 'థ్రిల్లర్' జాక్సన్ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మరింత పెంచిందన్నారు. పాప్ సంగీతంలో వినూత్నమైన శైలి, నృత్యం, గాత్రంతో ఆయన కోట్లాది మంది అభిమానులను అలరించారని తెలిపారు. జాక్సన్ తన సంగీత ప్రస్థానంలో అనేక గ్రామీ అవార్డులు అందుకుని, ప్రపంచ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. మైఖేల్ జాక్సన్ తన జీవితంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులకు సహాయం చేసేవారని గుర్తు చేశారు. ఆయన జీవితం పలు విజయాలతో పాటు వివాదాలతో కూడుకున్నప్పటికీ, సంగీత ప్రపంచంపై ఆయన వేసిన ముద్ర మాత్రం చెరగనిదని అన్నారు. 2009 జూన్ 25న మైఖేల్ జాక్సన్ ఆకస్మికంగా మృతి చెందడం ప్రపంచవ్యాప్తంగా ఆయన అభిమానులను తీవ్ర విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆయన మరణించి సంవత్సరాలు గడుస్తున్నా, ఆయన పాటలు, నృత్యం, సంగీత ప్రతిభ నేటికీ అభిమానుల హృదయాల్లో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ హాస్పటల్ డాక్టర్ శ్రీనివాస్, ఏస్ రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# 22ఏ సమస్యకు పరిష్కారం చూపిస్తాం..
# ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగేలా చూస్తాం...







**●డోయెన్ కౌంటీ సమస్యలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ..**

**పటాన్‌చెరు, ఆగస్టు 30 (నేటి దర్శిని):** డోయెన్ కౌంటీ ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇస్నాపూర్--రుద్రారం పరిధిలోని డోయెన్ కౌంటీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 25 ఏళ్ల క్రితం నిబంధనల ప్రకారం ఏర్పడిన డీటీసీపీ లేఅవుట్‌లోని ప్లాట్లను ఇటీవల 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు క్రయవిక్రయాలు జరిగిన ప్లాట్లకు గ్రామపంచాయతీ అనుమతులు కూడా ఉన్నప్పటికీ ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

**స్వల్ప వర్షానికే వరద ముంపు**

కాలనీకి సంబంధించిన మౌలిక వసతుల సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంచర్‌కు ఆనుకుని ఉన్న కుంట కట్టను తొలగించడంతో స్వల్ప వర్షానికే భారీగా వరద నీరు కాలనీలోకి చేరుతోందని తెలిపారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న తమకు వరద ముంపు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

**22ఏ నుంచి విముక్తి కల్పిస్తాం...**

ప్లాట్ల యజమానుల సమస్యలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. 25 ఏళ్ల క్రితం నిబంధనల ప్రకారం ఏర్పడిన డీటీసీపీ లేఅవుట్ ప్లాట్లను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, సంబంధిత సర్వే నంబర్లను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చొరవ తీసుకుంటామని తెలిపారు. తద్వారా ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ సుదీర్ రెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, కౌన్సిలర్లు పాండు, లత వెంకటేష్, రాజు, అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్, సెక్రటరీ ప్రశాంత్ కుమార్, ట్రెజరర్ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, డైరెక్టర్లు నరసింహారెడ్డి, పులిరామిరెడ్డి, గజ్జల రామిరెడ్డి, రంగయ్య, సాయి సురేష్‌తో పాటు సొసైటీ సభ్యులు, ప్లాట్ల యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

**●సర్పంచ్ నేలపట్ల నరేందర్ రెడ్డి**



**ఆమనగల్లు, ఆగస్టు 30(నేటి దర్శిని);** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకుతోటపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంతో పాటు వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించారు. టోర్నమెంట్‌లో పలు జట్లు పాల్గొనగా, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ హోరాహోరీగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగడంతో ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. తుది పోరులో పల్లెటూరు బాయ్స్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎన్‌ఎస్‌ఆర్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. గ్రామ సర్పంచ్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. టోర్నమెంట్‌కు సహకరించిన స్పాన్సర్లను ఈ సందర్భంగా అభినందించారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను తరచూ నిర్వహించాలని కోరారు. టోర్నమెంట్ విజయవంతం కావడంతో క్రీడాకారులు, యువత, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, వీరేష్, వార్డ్ సభ్యులు బాలు,సాజీద్, డీకే, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య,సీనియర్ నాయకులు వట్టికోట కృష్ణ యువనాయకులు శివకుమార్ రెడ్డి, కే రాజు, మల్లేష్ సార్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

**●బాధిత చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక**

**●సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్**








**ఖమ్మం, ఆగస్టు 30(నేటి దర్శిని):** చిన్నారుల చిరునవ్వుల వెనుక దాగి ఉన్న బాధను గుర్తించడం.. వారి కళ్లలోని కన్నీటిని తుడిచి ఆశల వెలుగులు నింపడం.. రక్తం కోసం ఎదురుచూసే తలసేమియా చిన్నారులకు జీవితంపై భరోసా కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని, తలసేమియా కేవలం ఒక కుటుంబ సమస్య కాదని, సమాజం మొత్తం స్పందించాల్సిన మానవీయ సమస్య అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మం నగరంలోని కోణార్క్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ. విజయ్‌బాబు మాట్లాడుతూ... తలసేమియా వ్యాధి నిర్మూలనకోసం విస్తృత అవగాహనతో సామాజిక ఉద్యమం అవసరం అన్నారు. ఒక్క రక్తపు చుక్క.. ఓ చిన్నారి జీవితానికి ఆశాకిరణం అన్నారు. తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాన్ని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

**పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం**

సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా 16 ఏండ్లుగా తలసేమియా చిన్నారుల కోసం సేవలు అందించడం గొప్ప విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు. పిల్లలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ... తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ, ప్రముఖ జర్నలిస్ట్ నెల్లూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యతో బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య



**నిడమనూరు ఆగస్టు 30 (నేటి దర్శిని):** నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామం లో ఒక బాయిలో మహిళా మృతదేహం తేలాడుతుంది అని గ్రామస్తులు సమాచారం ఇవ్వడం తో నిడమునూరు పోలీస్ సిబ్బంది వెళ్లి బయటికి తీసి పరీక్షించగా పెద్దమాము ముత్తమ్మ అని నిర్ధారణ అయింది వాళ్ల కుటుంబ సభ్యులని విచారించగా ముత్తమ కొన్ని రోజులుగా మోకాళ్ళ సమస్యతో బాధపడుతుందని నొప్పులు ఎక్కువ కావడం డిప్రెషన్ కి గురై ఆదివారం సుమారు ఉదయం 10 ఎవరూ లేని సమయంలో కనిపించకుండా పోయిందని చివరికి బాయిలో శవం అయి కనిపిచింది అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతురాలి అక్క కుమారుడు పెద్దమము ఉపేందర్ ఫిర్యాది మేరకు డెడ్ బాడీని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై డి.విజయ్ కుమార్ తెలిపారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల గోపాల్




**దేవరకొండ ఆగస్ట్ 30 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా చెందిన చిట్యాల గోపాల్ గారు చిన్న తనం నుంచే అనేక రకాల సామాజిక కర్యమలో పాల్గొంటూ ఒక విద్యావేత్త గా ఎదిగి గురుకులాల్లో టీచర్ పనిచేస్తూ అనేకమంది నీరు పేద పిల్లకు ఉచితంగా కోచింగ్ ఇచ్చి గురుకులాల్లో సీట్లో రావడానికి ఎంతో కృషి చేశారు. అంతే కాకుండా అంబేత్కర్ స్థాపించిన అల్ ఇండియా సమత సైనిక్ దళ్ సంఘం లో దేవరకొండ అద్యక్షుడు గా వుండి అంబేద్కర్ అసయాల కోసం ఎంతో కృషి చేశారు. దానికి గుర్తింపు గా ఈరోజు హైదబాద్ లో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధ కృష్ణ గోపాల్ని అంబేత్కర్ నేషనల్ అవార్డుకు ఎంపిక చేయటం జరిగింది. ఈ అవార్డును సెప్టెంబర్ 5న హైదబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్టేట్ కాన్ఫరెన్స్ లో అంద జేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు మధిమాడుగు బిక్షపతి తది తరులు పాల్గోన్నారు.

# బిజినెస్

## మళ్లీ పెరగనున్న బంగారం ధరలు?

**వచ్చే వారం స్వల్పంగా పెరిగే అవకాశం**



అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, డాలర్ మారకం విలువలో హెచ్చుతగ్గులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో ఈ వారం బంగారం ధరల్లో ఒడిదుడుకులు కనిపించాయి. వారం ప్రారంభంలో స్థిరంగా కొనసాగిన పసిడి ధరలు.. వారాంతానికి వచ్చేసరికి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు కొంత ఊరట లభించింది. అయితే వచ్చే వారం బంగారం ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. అమెరికా వడ్డీ రేట్లపై కీలక నిర్ణయాలు వెలువడే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి పెరిగితే.. పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది. దీంతో పసిడికి డిమాండ్ పెరిగి ధరలు స్వల్పంగా పైకి కదిలే అవకాశముందని నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా డాలర్ విలువలో మార్పులు, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు కూడా బంగారం ధరలకు దిశానిర్దేశం చేయనున్నాయి. అయితే వచ్చే వారం నమోదయ్యే పెరుగుదల భారీగా ఉండకపోవచ్చని, స్వల్ప స్థాయిలోనే ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ఈ వారమూ ఐపీఓల సందడి

**మెయిన్‌బోర్డు, ఎస్ఎంఈ విభాగాల్లో ఏడు కంపెనీల ఇష్యూలు**




ప్రైమరీ మార్కెట్‌లో ఈ వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్‌బోర్డు, ఎస్ఎంఈ విభాగాల్లో కలిపి మొత్తం ఏడు కంపెనీలు తమ పబ్లిక్ ఇష్యూలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. దీంతో కొత్తగా మార్కెట్‌లోకి వచ్చే షేర్లపై ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. మెయిన్‌బోర్డు విభాగంలో పర్పుల్ స్టైల్ ల్యాబ్స్ ఐపీఓ ఆగస్టు 31న ప్రారంభమై సెప్టెంబర్ 2న ముగియనుంది. అలాగే రేస్ ఆఫ్ బిలీఫ్, దీపా జువెలర్స్ ఇష్యూలు సెప్టెంబర్ 1న ప్రారంభం కానున్నాయి. ఈ కంపెనీల ఐపీఓలకు సంబంధించి ఇన్వెస్టర్లు ధర, ఇష్యూ పరిమాణం, లాట్ సైజు వంటి అంశాలను పరిశీలించి పెట్టుబడి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఎస్ఎంఈ విభాగంలో అశుతోష్ ఫైబర్, శాంతి ఇనార్గానిక్స్, ఫైకెమ్ టెక్నాలజీస్, ఫార్మ్‌పీస్ కంపెనీలు ఐపీఓల ద్వారా నిధులు సమీకరించనున్నాయి. చిన్న, మధ్య తరహా సంస్థల షేర్లపై ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్లకు ఈ ఇష్యూలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు ఇప్పటికే ఐపీఓలు పూర్తి చేసుకున్న అగ్‌మాంట్ ఎంటర్‌ప్రైజెస్ సహా మొత్తం ఎనిమిది కంపెనీలు ఈ వారం స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. దీంతో ప్రైమరీ మార్కెట్‌తో పాటు సెకండరీ మార్కెట్‌లోనూ ఈ వారం సందడి నెలకొనే అవకాశం ఉంది.

## ఏథర్ నుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్

**రూ.99,999కే 'కోణార్క్'.. 200 కి.మీ వరకు రేంజ్**



ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ మరో కొత్త స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 'కమ్యూనిటీ డే 2026' కార్యక్రమంలో 'ఏథర్ కోణార్క్' పేరుతో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. రోజువారీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ స్కూటర్‌ను రూపొందించినట్లు ఏథర్ తెలిపింది.

ఏథర్ కోణార్క్ 100 నుంచి 200 కిలోమీటర్ల వరకు రేంజ్‌తో అందుబాటులోకి రానుంది. సంస్థ అభివృద్ధి చేసిన ఐదో తరం 'బెడ్‌రాక్' బ్యాటరీ ప్లాట్‌ఫామ్‌ను ఇందులో ఉపయోగించారు. ఈ బ్యాటరీ ప్లాట్‌ఫామ్‌పై ఏథర్ 10 ఏళ్ల వారంటీని అందిస్తోంది. దీంతో బ్యాటరీ పనితీరు, దీర్ఘకాలిక వినియోగంపై వినియోగదారులకు మరింత భరోసా కల్పించేందుకు కంపెనీ ప్రయత్నిస్తోంది.

**కొత్త ఛార్జింగ్ సొల్యూషన్**

అదే కార్యక్రమంలో అపార్ట్‌మెంట్లలో ఎలక్ట్రిక్ స్కూటర్లను సులభంగా ఛార్జ్ చేసుకునేందుకు 'ఏథర్ నోడ్' పేరుతో కొత్త ఛార్జింగ్ సొల్యూషన్‌ను కూడా సంస్థ పరిచయం చేసింది. అలాగే ఇప్పటికే వినియోగంలో ఉన్న పాత స్కూటర్ల బ్యాటరీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు 'ఏథర్ ట్రూ హెల్త్' రిపోర్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

తక్కువ ధరలో రోజువారీ ప్రయాణాలకు అనువైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందించడంతో పాటు ఛార్జింగ్, బ్యాటరీ ఆరోగ్యంపై వినియోగదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఏథర్ ఈ కొత్త ఉత్పత్తులను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

# స్పోర్ట్స్

## 15 ఏళ్లకే కెప్టెన్సీ.. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన వైభవ్..!

పదిహేనేళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ మరో ఘనత సాధించాడు. అత్యంత పిన్నవయస్కుడిగా పలు రికార్డులు నెలకొల్పిన వైభవ్.. ఈసారి కెప్టెన్సీ చేపట్టాడు. దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ లో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఎంపికైన ఈ కుర్రాడు.. సెమీఫైనల్లో సారథిగా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ గాయపడడంతో.. డిప్యూటీ అయిన వైభవ్ ఈస్ట్ జోన్ పగ్గాలు అందుకున్నాడు. తద్వారా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతి చిన్నవయస్కుడైన సారథిగా చరిత్ర సృష్టించాడీ డాషింగ్ ఓపెనర్. విధ్వంసక ఆటకు కేరాఫైన వైభవ్ పదిహేనేళ్లకే కెప్టెన్‌గా జట్టును నడిపించాడు. 2024లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. రెండేళ్లకే సారథిగా అవకాశం దక్కించుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్‌గా ఉన్న అతడు.. ఆదివారం సౌత్ జోన్‌తో సెమీఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. కెప్టెన్ ఇషాన్ కిషన్ చేతికి గాయమవ్వడంతో అతడు మైదానం వీడగా.. వైభవ్ బాధ్యతలు తీసుకున్నాడు. తనకంటే రెండింతలు వయసులో పెద్దవారైనా మహమ్మద్ షమీ, అభిమన్యు ఈశ్వరన్, ముకేశ్ కుమార్‌లకు 15 ఏళ్ల వైభవ్ నాయకత్వం వహించడం





విశేషం.

**రివ్యూ హిట్టే..**

మొదటిసారి దులీప్ ట్రోఫీ ఆడుతున్న వైభవ్ నాయకుడిగా తొలి మ్యాచ్‌లోనే బౌలింగ్, ఫీల్డింగ్ మార్పులతో ఆకట్టుకున్నాడు. ముకేష్ కుమార్ ఓవర్లో ఆర్యన్ జుయల్ ఆడిన బంతి..ఎడ్జ్ తీసుకోగా వికెట్ ఒడుపుగా అందుకున్నాడు. అయితే.. అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. తటపటాయిస్తూనే రివ్యూ తీసుకొని విజయవంతమయ్యాడు వైభవ్. దాంతో, తొలి రోజే సెంట్రల్ జోన్ జట్టు 266 పరుగులకే ఆలౌటైంది. రింకూ సింగ్(60), అర్యన్ జుయల్(46)లు మాత్రమే పర్వాలేదనిపించారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో అభిజిత్(3-38), ముకేశ్ కుమార్(3-56)లు మూడేసి వికెట్లు తీయగా.. షమీ, ఖురేషిలు రెండేసి వికెట్లతో రాణించారు. ఐపీఎల్‌లో రికార్డు శతకాలతో జాతీయ జట్టులోకి వచ్చిన వైభవ్ జింబాబ్వే పర్యటనలో మెరిశాడు. ఇప్పుడు దేశవాళీలోనూ అదరగొడుతున్నాడీ కుర్ర సంచలనం. ప్రతిసారి తుఫాన్ ఇన్నింగ్స్‌లతో వార్తల్లో నిలిచే వైభవ్ ఈసారి బంతితో మ్యాజిక్ చేశాడు. ఎడమ చేతివాటం స్పిన్నరైన అతడు.. నార్త్ ఈస్ట్ జోన్‌పై నాలుగు బంతుల్లోనే రెండు వికెట్లతో ఔరా అనిపించాడు. బ్యాటుతో 8 పరుగులే చేసినా ఆ రెండు వికెట్లతో ఈస్ట్ జోన్ సెమీస్ చేరడంలో తనవంతు పాత్ర పోషించిన అతడు.. తాను బౌలింగ్ చేస్తాననే విషయం కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదని చెప్పాడు. నార్త్ ఈస్ట్ జోన్ జట్టుపై నాలుగు బంతుల్లోనే 2 వికెట్లు తీసి ఆశ్చర్యపరిచాడు. తమ జట్టు సెమీస్ చేరడంలో కీలకమైన అతడు 'నేనూ వికెట్లు తీయగలను అని మా కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు తెలియదు' అని పేర్కొన్నాడీ యువ సంచలనం. ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ 210 పరుగులతో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లింది.

## థాయ్‌లాండ్‌పై షఫాలీ మెరుపులు..

**-ఆలౌట్ తప్పించుకున్న భారత్..!**




మహిళల ఆసియాకప్ తొలి పోరులో భారత జట్టు భారీ స్కోర్ చేసింది. పసికూన థాయ్‌లాండ్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ(64) అర్ధ శతకంతో చెలరేగగా.. టీ20ల్లో అరంగేట్రం ప్రతీకా రావల్(22) మెరిసింది. అయితే.. థాయ్ బౌలర్లు మిడిలార్డర్‌ను దెబ్బతీశారు. దాంతో.. టీమిండియా ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. క్రాంతి గౌడ్(15 నాటౌట్), శ్రీ చరణి(6 నాటౌట్)లు చివరి దాకా నిలబడి పరువు కాపాడారు. ఫలితంగా ప్రత్యర్థికి 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది హర్మన్‌ప్రీత్ సేన. దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియాకప్ తొలి పోరులో భారత జట్టును థాయ్‌లాండ్ బౌలర్లు భయపెట్టారు. టాస్ ఓడి టీమిండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన థాయ్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టారు. ఓపెనర్లు స్మృతి మంధాన(19), షఫాలీ వర్మ(64)లు దూకుడుగా ఆడి శుభారంభమిచ్చారు. అయితే.. సువాన్‌చొనారతి మెరుపు త్రోకు మంధాన వెనుదిరిగింది. 34వ తొలి వికెట్ పడగా అరంగేట్రం ప్లేయర్ ప్రతికా రావల్(22) జతగా షఫాలీ చెలరేగింది. ప్రత్యర్థి బౌలర్లకు దడపుట్టిస్తూ 8 ఫోర్లు, 3 సిక్సర్లు బాదింది. ప్రతీక కూడా బ్యాట్ ఝులిపించగా స్కోర్ పరుగులు తీసింది. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరిని ఔట్ చేసిన సులీపొర్న్ లవోమి(3-26) థాయ్‌కు బ్రేకిచ్చింది. అనంతరం మిడిలార్డర్ బ్యాటర్లు క్రీజులో నిలవకపోవడంతో భారత స్కోర్ వేగం తగ్గింది. ఆఖర్లో క్రాంతి గౌడ్(15 నాటౌట్), శ్రీ చరణి(6 నాటౌట్)లు పోరాడడంతో థాయ్ ముందు 160 పరగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా.

## టెస్టుల్లో నో బాల్స్‌పై గవాస్కర్ కీలక కామెంట్స్..

**వారికి ఫైన్ విధించాలని సూచన..!**

భారత్, శ్రీలంక మధ్య కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ మ్యాచులో ఈజీగా గెలిచేలా కనిపించిన టీమిండియా.. చివరిరోజు నాలుగు వికెట్లు తీయలేక మ్యాచును డ్రా చేసుకుంది. శ్రీలంక బ్యాటర్ సోనాల్ దినూష అద్భుత పోరాటంతో జట్టుకు ఓటమిని తప్పించాడు. అయితే ఈ మ్యాచ్ ద్వారా భారత బౌలర్ల నో బాల్ సమస్య మరోసారి తరపైకి వచ్చింది. స్పిన్నర్లు కూడా పదే పదే నో బాల్స్ వేయడం చర్చనీయాంశంగా మారింది. 2020లో టీవీ అంపైర్లు నో బాల్స్ కాలింగ్ ప్రారంభించినప్పటి నుంచి రవీంద్ర జడేజా ఒక్కడే ఏకంగా 89 నో బాల్స్ వేశాడు. ఈ విషయంపై మాట్లాడిన టీమిండియా స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టెస్టుల్లో ఫ్రీ హిట్ రూల్ తీసుకొస్తే.. నో బాల్స్ శాతం తగ్గుతుందని వ్యాఖ్యానించాడు. అయితే ఈ ఆలోచనను భారత




దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా ఖండించాడు. "టెస్ట్ క్రికెట్‌లో బ్యాటర్లకు పరుగులు చేయడం ఇప్పటికే చాలా సులువైంది. బౌండరీలను దగ్గరకు జరపడం, ఓవర్‌కు రెండు బౌన్సర్లు మాత్రమే అనుమతించడం వంటి నిబంధనలు ఉన్నాయి. ఇప్పుడు ఫ్రీ-హిట్ కూడా ఇస్తే బ్యాటర్లకు ఇంకా లబ్ధి చేకూరుతుంది. ఓవర్ స్టెప్పింగ్ విషయంలో బౌలర్లకు ఎలాంటి మినహాయింపులు ఉండకూడదు. ఆటగాళ్ల చేతుల్లో ఉండే అతికొద్ది విషయాలలో రన్-అప్ ఒకటి. ఈ రోజుల్లో రన్-అప్ కొలుచుకోవడానికి టేప్ అందుబాటులో ఉంది. అలాంటప్పుడు క్రీజు దాటి అడుగు వేయడానికి ఎలాంటి కారణాలు, సాకులు ఉండకూడదు. నో-బాల్స్ వల్ల మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. దీన్ని వెంటనే అరికట్టాలి" అని గవాస్కర్ పేర్కొన్నాడు. ఫ్రీ-హిట్‌కు బదులుగా ఆర్థికపరమైన జరిమానాలు విధించాలని గవాస్కర్ ప్రతిపాదించాడు. "ప్రతి నో-బాల్‌కూ బౌలర్‌పై జరిమానా విధించాలి. తప్పు రిపీట్ అయితే ఆ ఫైన్ మొత్తాన్ని రెట్టింపు చేయాలి. అంతేకాదు, బౌలింగ్ కోచ్‌కి కూడా బౌలర్ ఫైన్‌లో సగం మొత్తాన్ని జరిమానాగా విధించాలి. అలా సేకరించిన డబ్బును సిరీస్ ముగిశాక జట్టు డిన్నర్ కోసం ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల బౌలర్లలో క్రమశిక్షణ పెరుగుతుంది" అని సన్నీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

